# స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్ నిర్వచన ము

"స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్" అనేది స్వేచ్ఛకు సంబందించినది. ఇది వెలకు సంబందించినది కాదు. దీన్ని అర్థం చేసుకోవడం కోసం మనం "స్వేచ్ఛ" అన్న భావాన్ని "మన భావాలను ప్రకటించేందుకు లభించేటువంటి స్వేచ్ఛ"గా అర్థం చేసుకోవచ్చు. ఇది ఉచితంగా ఇచ్చిన వస్తువు వంటిది కాదు.

స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్ వాడు వారు దానిని స్వేచ్ఛగా వాడుకోవచ్చు, నకలు చేయవాచ్చు, పంచవచ్చు, పరిశీలించవచ్చు, మార్పులు చేసి అభివృద్ధి చేయవచ్చు. వివరంగా చెప్పాలంటే, ఇది సాఫ్ట్‌వేర్ వాడు వారికి నాలుకు విధాలుగా స్వేచ్ఛను ఇస్తుంది.

- సాఫ్ట్‌వేర్ కార్యక్రమాన్ని ఏ అవసరానికైనా వాడుకునేందుకు స్వేచ్ఛ
- కార్యక్రమం ఎలా పనిచేస్తుందో పరిశీలించి, మనకు అనుకూలంగా దానిని సరిపరచుకునేందుకు స్వేచ్ఛ .సోర్స్ కోడ్ అందుబాటులో ఉండటం ఇందుకు అవసరం.
- ఇతరులకు సహాయం చేయటం కోసం నకలు చేసి పంచేందుకు స్వేచ్ఛ
- కార్యక్రమాన్ని అభివృద్ధి చేసి, ఆ మార్పులను అందరూ లాభం పొందేలా బహిరంగంగా విడుదల చేసేందుకు స్వేచ్ఛ. సోర్స్ కోడ్ అందుబాటులో ఉండటం ఇందుకు అవసరం.

ఒక కార్యక్రమం దానిని వాదే వారందరికీ ఇటువంటి స్వేచ్ఛను ఇస్తే, అది స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్ అవుతుంది. మీరు కార్యక్రమాన్ని మార్పులు చేసి కానీ చేయకుండా కానీ, వెలకు కానీ ఉచితంగా కానీ, ఎవరికైనా ఎక్కడైనా స్వేచ్ఛాగా పంచగలగాలి. ఇవన్నీ స్వేచ్ఛాగా చేయచ్చు అంటే ఇందుకు ఎవరికైనా వెల చెల్లించాల్సి కానీ ఎవరి రజామందీ ఐనా తీసుకోవాల్సిన అవసరం కానీ లేదు అని అర్థం.

మీకు మార్పులు చేసి, ఎవరికీ చెపాకుండానే వాటిని మీ స్వకార్యానికి వాడుకునేందుకు స్వేచ్ఛ ఉండాలి. మీరు చేసిన మార్పులను ప్రచురిస్తే ఎవరికైనా తెలియచేయాల్సి కానీ, ఒక విధానాన్ని పాటించాల్సి కానీ ఉండకూడదు.

స్వేచ్ఛగా కార్యక్రమాన్ని వాడుకోవటం అంటే ఎటువంటి వ్యక్తి ఐనా సిబ్బంది (organization) ఐనా ఎటువంటి కంప్యూటర్ సిస్టమ్‌పై ఉపయోగించడానికైనా, ఏ విధమైన పనికైనా కార్యక్రమాన్ని తయారుచేసిన వారినికానీ, మరెవరినైనా కానీ సంప్రదించకుండా వాడుకునేందుకు స్వేచ్ఛ.

నకలు చేసి మరల పంచేందుకుగల స్వేచ్ఛ కార్యక్రమాన్ని ద్విసంఖ్యామానం (బైనరీ) లేదా నిర్వర్తించగల (ఎక్సిక్యూటబుల్) రూపాలలో, మూల కార్యక్రమం, మరియు మార్చిన కార్యక్రమం సోర్స్ కోడ్ ను పంచేందుకు అనుమతించాలి. (స్వేచ్ఛాగా లభించే ఆపరేటింగ్ సిస్టమ్‌లను సులువుగా స్థాపించేందుకు వీలుపడేల చేయటానికి కార్యక్రమాలను నిర్వర్తించగల రూపంలో పంచటం అవసరం) కొన్ని కార్యక్రమాలను ద్విసంఖ్యామానం (బైనరీ) లేదా నిర్వర్తించగల (ఎక్సిక్యూటబుల్) రూపాలలోకి మార్చటం వీలు కాకపోయినా (కొన్ని కంప్యూటర్ భాషలలో ఇది సాధ్యపడదు కాబట్టి), అలా చేసే మార్గం ఎప్పుడన్నా వస్తే, ఆ రూపాలను పంచేందుకు స్వేచ్ఛ ఉండాలి.

మార్పులు చేసి అభివృద్ధులను ప్రరురించేందుకు వేలు చేసే స్వేచ్ఛ వాడు కోవాలటే, సోర్స్ కోడ్ మీ అందుబాటులో ఉండలి. అంటే, సోర్స్ కోడ్ అందుబాటులో ఉండటం, స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్‌కు అత్యవసరం అన్న మాట.

ఉపలభ్యమైన స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్‌లలోని భాగాలను జతచేసి కర్యక్రమాలను మార్చటం ఒక ముఖ్యమైన పద్ధతి. ఏ లైసెన్స్ ఐనా ఇలా చేయుటానికి అనుమతించక పోయినా, మీరు కాపీరైట్ కలిగి ఉండాలని సూచించినా ఆ లైసెన్సు చాలా పరిమితమైనది కాబట్టి దానిని స్వేచ్ఛా సాఫ్ట్‌వేరుతో వాడుకోలేము.

ఈ స్వేచ్ఛా రూపాలన్ని నిజంగా వాడుకో గలగాలంటే, మీరు తప్పు చేయనంతవరకూ అవి ఖండితమై ఉండాలి.తయారు చేయువారికి సరైన కారణం లేకుండా లైసెన్సును కొట్టివేసేందుకు హక్కును ఇస్తే, ఆ సాఫ్ట్‌వేరు స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్ కాదు.

ఐతే, ప్రధాన స్వేచ్ఛా నిర్వచనాలను విరోదించకుడా, స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్‌ను పంచేందుకు నియమాలను చేయవచ్చు. ఉదాహరణకు, "కాపీలెఫ్ట్" అనే నియమం ప్రకారం ఒక కార్యక్రమాన్ని మరల పంచేటప్పుడు, మీరు ప్రజలకు ప్రధన స్వేచ్ఛలు పోయేలా కొత్త నిర్భంధనలను విధించలేరు.ఈ నియమం ప్రధాన స్వేఛ్ఛలను విరోదించదు; నిజానికి వాటిని కాపాడుతుంది.

మీరు స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్‌ను వెలకు కానీ ఉచితంగా కానీ పొందిడవచ్చు. మీరు దానిని ఎలా సంపాదించినా సరే, మీకు ఎప్పుడు దానిని నకలు చేయటానికి, మార్చటానికి అమ్మటానికి కూడా స్వేచ్ఛ ఉంటుంది.

స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్ అంటే వ్యాపారానికి వాడకూడదు అన్న నియమం లేదు.ఏ స్వేఛ్ఛా కార్యక్రమమైనా దానిని వ్యాపార అవసరాలకు, వ్యాపార అభివృద్ధి కోసం, వ్యాపారం కోసం పంచటానికి అనుమతించాలి.వ్యాపారరీత్యా స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధిచేయటం ఇప్పుడు మామూలైపోయింది; ఇటు వంటి సాఫ్ట్‌వేర్‌లు చాలా ముఖ్యమైనవి.

మార్చిన సాఫ్ట్‌వేర్‌ని ఎలా కట్టకట్టాలి (ప్యాకేజి) అన్న విధానంపై నిబంధనలలు కలిగి ఉండచవచ్చు, అవి మీరు విడుదల చేసేందుకు, సొంతానికి వాడుకునేందుకు గల స్వేఛ్ఛకు అడ్డురానంతవరకు.అదే విధంగా, "ఒక వర్షన్‌ను ఇలా లబ్యమయ్యాలా అందచేస్తే, ఇంకొకలా కుడా లభించేలా చెయ్యాలి" లాంటి నియమాలకూడా ఉండ వచ్చు. బహిరంగంగా ప్రయోజనానికి విడుదల చేసిన వర్షన్ల సోర్స్ కోడ్ ఉపయోగిచువారికి తప్పనిసరిగా లభ్యం చేయాలి అన్నటు వంటి నియమాలు కూడా ఉండ వచ్చు. మీరు మార్పులు చేసిన ఒక వర్షన్‌ను పచుతే, దానిని ముందు వృద్ధి చేసిన వారు కోరితే వారికి కొత్త వర్షన్ నకలు మీరు పపేలా, లేదా మీరు చేసిన మార్పులను మీవిగా ప్రచురించినప్పడు గుర్తించేలా లై సెన్స్ నియమాలను విధించవచ్చు.

గ్నూ ప్రాజెక్ట్ విషయానికి వస్తే, మేము "కాపీలెఫ్ట్" ద్వారా ఈ స్వేఛ్ఛల చట్టబద్ధంగా కాపాదతాము.కానీ "నాన్ కాపీలెఫ్టెడ్ (కాపీలెఫ్ట్ కాని)" స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్లు కూడా ఉన్నాయి.కాపీలెఫ్ట్ వాడటాం అవసరం అని మేము భావించటానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి, కానీ నాన్ కాపీలెఫ్టెడ్ ఐన స్వేఛ్ఛా కార్యక్రమాలను వాడటాన్ని మేము విరుద్ధించము.

"స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్", "కాపీ లెఫ్టెడ్" మిగితా వర్గాలకు చెందిన సాఫ్ట్‌వేర్ల సంబంధాల గురుంచి తెలుసుకోవడానికి "సాఫ్ట్‌వేర్ వర్గాలను" చదవండి.

కొన్ని సార్లు గవర్నమెంటు ఎగుమతి నియమాలు, వ్యాపార నియమాల వల్ల, మీరు నకలులను అంతర్జాతీయంగా పంచటానికి ఆటంకం కలుగవచ్చు. సాఫ్ట్‌వేర్ తయారు చేయువారికి ఈ నియమాలను విరుద్ధించే హక్కు లేదు. ఐనా వారు వారి కార్యక్రమాలను వాడటాని ఇటువంటి నియమాలను విధించేందుకు నిరాకరించాలి. ఇలా చేయడం వల్ల ఈ గవర్నమెంట్ల అధికారంలోలేని వారిపై ఎటువంటి భారం పడదు.

సాధారణంగా వాడే "పైరసీ"లాంటి పదాలు మేము అంగీకరించని భావాలను వ్యక్తం చెయటం వల్ల, మేము వాటి వాడుకను సమర్థించం.వీటి గురించి తారుమారు మరియూ భ్రమపరచే పదాలు,

వచనాలపై చర్చ చదవండి.మాదగ్గార స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్ అన్న పదానికి వేరే భాషలలో ఉన్న అనువాదాల జాబితా కూడా ఉంది.

స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్ నిర్వచనంలో వివరించిన శూచకాలను మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోవాలసి ఉంది.ఒక సాఫ్ట్‌వేర్ లైసెన్స్ స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్ లైసెన్స్ అవుతుందోలేదో నిర్ణయించడానికి ఈ శుచకాల వివరించే భావాలను, శుచకాలకు వాడిన పదాలను దృష్టిలో పెట్టుకోవాలి.ఏ లైసెన్స్ ఐనా, ఈ శుచకాలలో ఊహించని విధంగా అసమ్మతమైన నియమాలను విధిస్తే, దానిని మేము తోసివేస్తాము.కొన్ని సార్లు ఒక లైసెన్స్ నియమం సరైనదో కాదో నిరణయించడానిసి కూలకుషంగా ఆలోచించాల్సి ఉంటుంది. కొన్ని సార్లు వకీలును కూడా సంప్రదించల్సి ఉంటుంది.ఒక విషయంపై నిర్ణయం తీసుకున్నప్పడు, ఒక లైసెన్సు ఎందుకు సరైనదో కాదో అని అర్థం చేసుకునేందుకు మేము ఆ శుచనలను తాజాపరుస్తాము.

ఒక లైసెన్స్‌ను స్వేఛ్ఛా లైసెన్సుగా పరిగణించవచ్చో లేదో తెలుసుకోవడానికి మా స్వేఛ్ఛా లైసెన్సుల జాబితాను చూడండి. మీకు కావలసినటువంటి లైసెన్స్ ఈ జాబితాలో లేకపోతే, దాని గురించి తెలుసుకోవడానికి మాకు <licensing@gnu.org> కి ఈమైల్ పంపిచ్చవచ్చు.

మీరు కొత్త లైసెన్స్ తయారు చేయాలనుకుంటునట్లైతే ఎఫ్.ఎస్.ఎఫ్. ని సంప్రదించడానికి పైన ఇచ్చిన అడ్రసుకు వ్రాయండి.ఎన్నో స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్ లైసెన్సులు ఉంటే వాడే వారికి అవన్నీ అర్థంచేసుకోవడానికి ఎక్కువ శ్రమ పడాల్సి ఉంటుంది; మీ ఉపయోగానికి కావలసినటు వంటి లైసెన్సు గుర్తించడానికి మేము సహాయపడగలం.

మీకు కావలసినటు వంటి లైసెన్సు లేకపోతే, మీరు చేసే కొత్త లైసెన్సు సరైన స్వేఛ్ఛా లైసెన్సు అయ్యుండేలా రూపొందించడానికి మేము సహాయం చేస్తాము.

మరొక కూటమి వారు "ఓపన్ సోర్స్" అన్న పదాన్ని "స్వేఛ్ఛా సాఫ్ట్‌వేర్" కు దగ్గరి అర్థం వచ్చేలా వాడుతూంటారు కానీ ఇవి రెండూ ఒకటి కావు.

# క్రియేటివ్ కామన్స్ ....

మీరు ఒక చక్కటి ఫొటో తీశారు. కానీ అది మీ flickr సైటు లోంచి తీసుకుని ఒక పత్రిక వారు ఉపయోగించారనుకోండి???
మీరు ఎంతో ఆలోచించి ఒక వ్యాసం రాశారు... దానిని ఎవరో copy చేసేసారు అనుకోండి ???

పై సందర్భాల్లో మీకు copyright అనేది ఉందని చాలా మందికి తెలీదు. ఇంటెర్నెట్ లో ఉంచే content అంతా చాలా సులభం గా దొంగిలించవచ్చు ఎందుకంటే అది digital కాబట్టి. అంటే ఎవరన్నా ఒక copy/paste చేస్తే చాలన్నమాట. ఆది వారిది అయిపోతుంది.

మరి మీరు మీ రచనలు, ఫొటోలు, బ్లాగ్‌లు వగైరాలను ఎలా కాపాడుకోవాలి ? ఒకవేళ మీ రచనలను కొన్ని షరతులతో ఎవరైన వాడుకోవడానికి అంగీకరించాలంటే ఎలా ? ఇలాంటి సందేహాలు మీకు గనక ఉంటే మీరు Creative Commons (wiki) గురించి తెలుసుకోవలసిందే.

copyright laws కింద మీరు రాసిన ఏ వ్యాసమైన మీకు automatic గా చెందుతుంది. ఎవరైన దానిని మీకు సమ్మతం లేకుండా ఉపయోగిస్తే వారిని శిక్షించవచ్చు. కానీ ఇందులో ఒక చిక్కు ఏమిటంటే మీరు ఒకవేళ కొన్ని సందర్భాల్లో మీరు రాసిన దాన్ని ఎవరయినా కొన్ని షరతులతో వాడుకోవడానికి అంగీకరించాలంటే కుదరదు. అందుకని creative commons అనే ఒక licensing విధానం ఉంది...

వీరు మీకు తగిన, మీకు కావలసినట్టుగా తీర్చుకునే license ని అందజేస్తారు. వీటిని మీ పనికి ఆపాదిస్తే చాలు. అందరు దానికి లోబడి ఉండాల్సిందే. ఇది ఉచితం. ఈ license ఉపయోగించినందుకు వారికి ఏమీ చెల్లించనక్కర్లేదు.

కాబట్టి మీరు ఇక మీదట మీరు కాపాడుకోవాలి అనుకునే content కి ఈ licensing విధానం ఉపయోగించండి.

## ఓపెన్ సోర్స్ ఉచితమా ?

ఓపెన్ సోర్స్ అంటే ఉచితం కాదు...

అసలు ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ (OSS) ఫిలాసఫీ ఏంటి ? అని తరచి చూస్తే అది చెప్పేది మీరు ఉపయోగించే సాఫ్ట్‌వేర్ యొక్క సోర్స్ మీ చెంత ఉండాలనే.

అంటే మీరు ఇవాళ ఓ సాఫ్ట్‌వేర్ కొన్నారనుకోండి దానికి చెందిన సోర్స్ కోడ్ మీ దగ్గర ఉంటుందన్నమాట. మీకు కావాలంటే దాని డిజైన్ గమనించవచ్చు, దాని కోడ్ చూడచ్చు, మార్చనూ వచ్చు. అలా ఉండే సాఫ్ట్‌వేర్ ని ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ అని అంటారు (OSS). కానీ ఇందులో ఎక్కడా ఇది ఉచితంగా ఉండాలి అని చెప్పలేదు. (ఉచితం మరియు ఓపెన్ సోర్స్ అయిన సాఫ్ట్‌వేర్ ని FOSS అని అంటారు) కానీ సాధారణంగా తొంభై శాతం పైన ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్లన్నీ ఉచితమే. ఇంకా ఎక్కువ శాతం కూడా అయి ఉండవచ్చు.

**ఉదా:** ఓపెన్ సోర్స్ అయి ఉచితం కాని సాఫ్ట్‌వేర్ రెడ్‌హాట్ లినక్స్. అది సప్లై చేసే సాఫ్ట్‌వేర్ ఓపెన్ సోర్స్. అదే లినక్స్. కానీ దానికి అది వాడుకదార్ల దగ్గర డబ్బు వసూలు చేస్తుంది. అది డబ్బు వసూలు చేసేది సోర్స్ కోసం కాదు. పాకేజింగ్ కి, సపోర్ట్ కీ. అంటే మీరు లినక్స్ లో సాధారణంగా అప్లికేషన్లు గానీ, ఫీచర్లు గానీ వ్యవస్థీకరించాలనుకుంటే అవి పాకేజీలుగా లభ్యం అవుతాయి. ఎలా అంటే రెడ్‌హాట్ ఆధారితమయిన లినక్స్ ఫ్లేవర్లలో RPM లని ఉంటాయి. డెబియన్ ఆధారిత లినక్స్ ఫ్లేవర్లలో deb లుఉంటాయి.

అలా ఆ పాకేజీలను వాడుకదార్లకు కావలసిన రీతిలో సృష్టించినందుకూ, సోర్స్ కోడ్ ని మెయిన్‌టెయిన్ చేసినందుకూ అది డబ్బు వసూలు చేస్తుందన్నమాట. అలాగే మీ వర్షన్లలో బగ్గులున్నాయనుకోండి వాటిని ఫిక్స్ కూడా చేసి ఇస్తారు. మామూలుగా అయితే లినక్స్ కమ్యూనిటీ ఆధారితమయినది కాబట్టి మీరు ఎవరో ఒకరు ఆ బగ్గుని ఫిక్స్ చేసేవరకూ ఆగాల్సొంటుంది (అదీ త్వరగానే ఫిక్సయిపోతుందనుకోండి.) కానీ ఈ మోడల్ లో అయితే మీకు ఆ బగ్గులు ఫిక్స్ చేసేందుకు సపోర్టు రెడ్‌హాట్ నుండి లభిస్తుంది.

ఇక్కడ నేను మాట్లాడేది ఫెడోరా గురించి కాదు, రెడ్‌హాట్ ఎంటర్ప్రైయిస్ వర్షన్ గురించి. ఫెడోరా అని రెడ్‌హాట్ నుండి ఉచిత వర్షన్ కూడా ఉంది.

అలా ఓపెన్ సోర్స్ నుండి రెవెన్యూ సృష్టించుకున్న కంపెనీలు కూడా ఉన్నాయన్నమాట. ఉచితంగా లభిస్తుంటే ఎవరు వాడతారులే అనుకుంటున్నారా ? చాలా ఎంటర్ప్రైయిజులే దీనిని వాడతాయి. ఎందుకంటే సపోర్టు లభ్యమవుతుంది. అది అవసరం. ఉదాహరణకి మీరు ఓ ప్రోడక్ట్ ని ఓపెన్ సోర్స్ కోడ్ పైన తయారు చేస్తున్నారనుకోండి, సగం కోడ్ తయారయిన తరవాత ఆ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ లో బగ్గులుంటే మీరు మీ ప్రోడక్ట్ ని ఆపెయ్యలేరు కదా. అందుకనే ఆ భరోసా కోసమే కంపెనీలు వీటిని వాడతాయి.

ఓపెన్ సోర్స్ కోసం ఎన్నో లైసెన్సులున్నాయి GPL, Apache, Mozilla Public License, వగైరా... కొద్ది తేడాలతో ఇవన్నీ ఒకటే. మీరు సోర్స్ ఉపయోగించండి, మార్చండి. మళ్ళీ పది మందికి పంచండి. ఇలా చెయ్యడం వల్ల కోడ్ నాణ్యత వాడుతున్నకొద్దీ పెరుగుతుంది.

**ఇవన్నీ ఎందుకు అసలు ఓపెన్ సోర్స్ ఎందుకు ఉపయోగించాలంటారా ?**

మీరుపయోగించే లేదా కొన్న సాఫ్ట్‌వేర్ కోడ్ మీ దగ్గరే ఉంటుంది. దానికి కావలసిన మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఆ కోడ్ ని, డిజైన్ ని గమనించి మరింత మంచి సాఫ్ట్‌వేర్ రాయవచ్చు. కావాలంటే చిన్న చిన్న బగ్గులుంటే వాటిని మీరే ఫిక్స్ చేసుకోవచ్చు. స్వేఛ్ఛ ఉంటుంది.

ఇక మామూలు వాడుకదారు విషయానికొస్తే చాలా మటుకు ఓపెన్ సోర్స్ ఉచితం. సాఫ్ట్‌వేర్ ఉచితంగా లభిస్తుంది. అది కూడా నాణ్యమైనది.